ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఖమ్మం
KHAMMAM
1
ఆదివారం, 20 ఏప్రిల్ 2025

పేదలకు ఇక సన్నబియ్యం

కొనే బాధలేదు



రఘునాథపాలెం మండలం బూడిదెంపాడులో గుడిబండ రాజారావు ఇంటిలో సన్నబియ్యంతో భోజనం చేస్తున్న మంత్రి తుమ్మల

- గత ప్రభుత్వంలో పేదల నోట్లో మన్ను
- అందుకే వారి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం
- దేశంలో సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రఘునాథపాలెం మండలంలో విస్తృత పర్యటన
- బూడిదంపాడులో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం

ఖమ్మం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలో నిరుపేదలకు ఇకపై సన్నబియ్యం కొనుగోలు చేసే బాధ లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేదల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. గతంలో రేషన్‌బియ్యాన్ని కిలో రూ.10నుంచి రూ.13లకు కొనుగోలు చేసి వాటిని రిసైక్లింగ్ చేసి బియ్యం మాఫియా లాభపడిందన్నారు. పేదల నోట్లో మన్ను కొట్టి నోట్ల కట్టలతో మాఫియా లాభపడిందన్నారు. ఈ పరిస్థితిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. రఘునాథపాలెం మండలం బూడిదెంపాడులో సన్నబియ్యం లబ్ధిదారుడైన నిరుపేద గుడిబండ్ల రాజారావు ఇంట్లో శనివారం ఖమ్మం ఇన్‌చార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం సీపీ సునీల్‌దత్‌తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తమకు భోజనం ఏర్పాటు చేసిన రాజారావుతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తమది నిరుపేద కుటుంబమని, తమకు ఇల్లు కూడా లేదని, ఇల్లు మంజూరు చేయాలని రాజారావు కోరాడు. దాంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్టు మంత్రి తుమ్మల ప్రకటించారు. అనంతరం ఆయన విలేకరులతో (మిగతా 2వ పేజీలో)

మైనర్ డ్రైవింగ్.. తల్లిదండ్రులకు జరిమానా

- బైక్‌లు ఇచ్చిన ఎనిమిది మందికి రూ.1,000 ఫైన్
- తీర్పు చెప్పిన ఖమ్మం నాలుగో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్

ఖమ్మం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇన్నాళ్లు మైనర్లు బైక్‌లు నడిపితే మహా అయితే స్టేషన్‌కు వెళ్లి ఫైన్ చెల్లించి బైక్ తీసుకెళ్లేవారు. కానీ ఖమ్మం పోలీసులు, న్యాయాధికారులు దీనికి చెక్ పెట్టారు. గతంలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే వారికి స్టేషన్‌లోనే జరిమానా విధించి పంపించేవారు. కానీ తాజాగా ఖమ్మం జిల్లా పోలీసులు తొలిసారి మైనర్లకు వాహనాలిచ్చిన తల్లిదండ్రుల పేర్లను చార్జిషీట్లో (మిగతా 2వ పేజీలో)

కాసుల మత్తులో

కక్కుర్తి వైద్యం

- కనీస నిబంధనలు పాటించని అనేక ప్రైవేటు ఆస్పత్రులు
- అవసరం లేకపోయినా పరీక్షలు
- రోజుల తరబడి ఇన్‌పేషెంట్లుగా ఉంచుకొని బిల్లు వసూలు
- వెల్లువలా ఫిర్యాదులు
- పట్టించుకోని వైద్యాధికారులు

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇలా పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యసేవలు గాడితప్పుతున్నాయి. ఆస్పత్రి వృత్తి సేవాభావంతో స్వీకరించి చేయాల్సిన కొందరు కేవలం డబ్బులే పరమావధిగా రోగులను ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఇటీవల జిల్లాలో అనేకం జరుగుతున్నాయి. శస్త్రచికిత్సలు వికటించించి మృత్యువాత పడుతున్న ఘటనల్లో చాలా వరకు సరైన వైద్యం అందకే జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నింటినీ (మిగతా 2వ పేజీలో)

సీఎంఆర్ఎఫ్ బిల్లుల జారీలో అవకతవకలు 3

- ఖమ్మం నగరంలో 10 ఆస్పత్రుల మూసివేత
- ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి



చిత్రజ్యోతి

★ SINCE 1965 ★



ఆ లోటును భర్తీ చేస్తుంది

- మోహనకృష్ణ ఇంద్రగంటి

'అష్టాచెమ్మ', 'గోల్కొండ హైస్కూల్', 'సమ్మోహనం' వంటి చిత్రాలతో సెన్సిబుల్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఆయన తెరకెక్కించిన తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడవాయూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఈ నెల 25న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా మోహనకృష్ణ మీడియాతో ముచ్చటించారు. "ఒకప్పటితో పోల్చితో తెలుగులో పూర్తి స్థాయి కామెడీ చిత్రాల సంఖ్య తగ్గిపోయింది. ఆ లోటును భర్తీ చేస్తుందీ చిత్రం. కథానాయకుడి పాత్రకు ఎవరు సరిపోతారా అని వెతికే క్రమంలో, ప్రియదర్శి నటించిన 'బలగం'తో పాటు ఆయన చేసిన మరికొన్ని చిత్రాలు చూశా. ఈ కథకు ఆయనే సరిపోతారనిపించింది. ఇందులో పాత్రలన్నీ కొత్తగా ఉంటాయి. కేవలం థియేటర్లో చూసి ఆనందించడమే కాకుండా.. కొన్ని రోజుల పాటు మాట్లాడుకునేలా ఉంటుందీ సినిమా. అన్ని వర్గాలను మెప్పించే ఈ చిత్రం, కాసేపు మీ కష్టాలన్నింటినీ మర్చిపోయేలా చేస్తుంది. జాతకాలను అతిగా నమ్మే ఓ యువకుడి జీవితంలో జరిగిన ఆసక్తికరమైన సంఘటనలే చిత్రకథాంశం. నమ్మకం మూఢనమ్మకంగా మారి, ఇతరుల్ని ఇబ్బందిపెట్టకూడదనే సందేశాన్ని వినోదాత్మకంగా అందిస్తుంది. సినిమాలో కడుపుబ్బా నవ్వుకునే వినోదంతో పాటు ఓ క్రైమ్ ఎలిమెంట్ ఉంటుంది. అది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దర్శకుడిగా ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. ఇప్పుడు ప్రేక్షకుల అటెన్షన్ స్పాన్ తగ్గిపోయింది. వారు థియేటర్లో మొబైల్ తీయకుండా ఉంచగల స్థాయిలో సినిమాలు తీయడం దర్శకులు నేర్చుకోవాలి" అని చెప్పారు.




ఎన్ని అబద్ధాలు చెప్పినా మా సినిమా గెలుస్తుంది

విజయశాంతి

"అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాను హిట్ చేసిన ప్రేక్షకులకు పాదాభివందనాలు. క్లైమాక్స్ కోసం కల్యాణ్‌బాబు తీసుకున్న రిస్క్ వల్లే సినిమా ఇంత గొప్పగా వచ్చింది. సినిమాకు నెగెటివ్ ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదు. దుష్ప్రచారం చేసేవారు దయచేసి మైండ్‌సెట్‌ను మార్చుకోండి. వారు సినిమా బాగాలేదని ఎన్ని అబద్ధాలు చెప్పినా, చివరికి మా సినిమానే గెలుస్తుంది. కోట్లు ఖర్చు పెట్టి తీసిన సినిమాను బ్రతకనివ్వండి. మనస్ఫూర్తిగా సినిమాను దీవించడం నేర్చుకోండి" అని నటి విజయశాంతి అన్నారు. కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవలె విడుదలైంది. సక్సెస్ మీట్‌లో కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ "కమర్షియల్ సినిమాలోనూ కొత్తదనం ఉంటేనే ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. ఈ విషయంలో దర్శకుడు ప్రదీప్ ప్రేక్షకుల అంచనాలను అందుకున్నాడు" అని చెప్పారు.















విద్యార్థులతో కళాశాల చైర్మన్ ప్రసాద్

జేఈఈ మెయిన్‌లో
న్యూవిజన్ విజయకేతనం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో నగరంలోని 'న్యూవిజన్' కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్‌లు తెలిపారు. ఓపెన్ కేటగిరిలో అజ్మీరా రోషిక్ మణిదీప్ 1765, పేరాల ప్రణవ్ 1,784వ ర్యాంకు సాధించారని అన్నారు. వివిధ కేటగిరీల్లో అజ్మీరా రోషక్ 5, బి.వేణు 74, శ్యామ్ 147, బి.పీయుష్‌వర్ధన్ రాథోడ్ 231, బి.చరణ్ 472, స్వర్ణ మనస్విక్ 523, ఆర్.కౌశిక్ 623, సిహెచ్. సాయికృష్ణ 950, జి.చరణ్ నాయక్ 1,099, జి.కార్తిక్ సాయి 1,209, ఆర్. షణ్ముఖప్రియ 1,210, పి.సాంచో 1,232, పి.యశస్విని 1,423, సీహెచ్.శ్రీహాస్ 1,562, పి.రోహిత్ 1,698, కె.మధురహాసిని 1,765, బి.వంశీ 2,157, బి.యశ్వంత్ 2,206, టి.మోహన్‌రెడ్డి 2,207, బి.శివనాగచైతన్య 2,281, వి.ఆశిష్ 2,489, బి.ధన్‌తేజ 2,489, యం.చరణ్ వెంకట్ 2,518, బి.సిద్దార్థ్ 2,660, వి.బృహత్‌సేన 2,737, బి.వివేక్‌రామ్ 3,038, ఆర్.గుణదీప్ 3,232, పి.చేతన్ చంద్ర 3,455, టి.బ్రాహ్మణి 3,571, సిహెచ్.శ్రీరామ్ 3,685, పి.ఠాగోర్ 3,694, ఎ.సేవానాథ్ 3,909, యం.విశ్వక్ 4,724, యన్.చరిత్‌బాలనందన్ 4,905 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. వివిధ కేటగిరీలలో 1000లోపు 10 ర్యాంకులు, 5వేల లోపు 37 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ ఐఐటీ, అడ్వాన్స్, నీట్ పరీక్షల్లో తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను కళాశాల చైర్మన్, అకాడమిక్ డైరెక్టర్, సీహెచ్ కార్తీక్, డైరెక్టర్ గోపీచంద్, ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంజనీర్‌గా స్థిరపడాలని... : అజ్మీరా రోషిక్ మణిదీప్



మెయిన్‌లో కేటగిరి ర్యాంకులో ఆల్ ఇండియా 5వ ర్యాంకు, ఓపెన్ కేటగిరిలో 1765వ ర్యాంకు సాధించటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ర్యాంకు రావటానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంది. రానున్న రోజుల్లో ఇంజనీర్‌గా స్థిరపడాలని ఉంది. నగరానికి చెందిన రోషిక్ తల్లిదండ్రులు బాలాజీ, నీలాభాయ్. తండ్రి బాలాజీ అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేస్తున్నారు. టెన్త్‌లో 9.7 జీపీఏ సాధించా.



విద్యార్థులతో కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య

జేఈఈ ఫలితాల్లో
శ్రీచైతన్య జయకేతనం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): శనివారం విడుదలైన జేఈఈ మెయిన్ ఫలితాల్లో నగరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఓపెన్ కేటగిరిలో 666 తోపాటు 27, 41, 45, 100, 133, 258 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. కళాశాలకు చెందిన జశ్వంత్‌రామ్ 27, ప్రసాద్ 41, శృతి 45, కుశాల్ 100, ఐ.అను 133, సిద్దార్థ్ 258, అఖిల్ 513, సాయికుమార్ 579, జి.రాహుల్ 714, వి.ప్రణతి 816, ఎస్‌వి. వీరబ్రహ్మం 833, జి.హరీష్ 841, వై.జగదీష్ 920, ఏ.గోవర్ధన్ 1,083, ఎం.ఆకాష్ 1,326, టి.జీవన్ 1,344, ఎల్.తరుణ్ 1,350, డి.అరుణ్ 1,398, బి.వెన్నెల 1,460 వంటి ర్యాంకులతో జయకేతనం ఎగురవేశారన్నారు. 99 పర్సంటైల్‌తో 19 మంది, 500లోపు 6, 1000లోపు 13, 2000 లోపు 22, 5000లోపు 100 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్, డైరెక్టర్లు మాట్లాడుతూ మారుతున్న పరీక్ష విధానాలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసి తులనాత్మకత విద్యా ప్రమాణాలతో బోధనను అందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, సీహెచ్ చేతన్ మాధుర్ వర్మ, సీహెచ్ బ్రహ్మం తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడాలని ఉంది : జశ్వంత్‌రామ్



జేఈఈ మెయిన్ ఫలితాలలో కేటగిరిలో 27వ ర్యాంకు సాధించటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ర్యాంకు రావటానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన హెచ్.జశ్వంత్‌రామ్ పదోతరగతి వాణి విద్యాలయంలో చదివి 10 జీపీఏ సాధించాడు. తల్లిదండ్రులు రాంబాబు, కిరణ్మయి. ఇద్దరు ఉపాధ్యాయులు. ఈ ర్యాంకు రావటానికి నన్ను ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు కృతజ్ఞతలు.



విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

జేఈఈ ఫలితాల్లో కృష్ణవేణి ఐఐటీ, మెడికల్ అకాడమి
విజయదుందుభి

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నగరంలోని కృష్ణవేణి ఐఐటీ మెడికల్ అకాడమి విజయదుందుభి మోగించిందని కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు తెలిపారు. కళాశాలకు చెందిన బి.సంపత్ 62, బి.బాలాజీ 119, సీహెచ్ త్రిపుర 288, పి.మణిచంద్రసాయి 572, పి.నాగరాజు 1082, ఏ.శ్రీవెంకటసాయి కృష్ణ 1499, టి.దినేష్ 1550, జి.పాల్ జాషువా 1882, బి.పూజిత 1891, బి.మహేశ్వరి 2393, బి.రాహుల్ 2782, జి.సాహిత్ 2818, బి.స్ఫూర్తి 3058, బి.భానుప్రసాద్ 4004, బి.రామకృష్ణ 4227, జె.శివచేతన్ 4240, డి.రాజేశ్వరి 4261, ఎల్.సాయి 4365, బి.చక్రవర్తి 4390, బి.కృష్ణప్రసాద్ 4441, పి.ప్రవీణ్‌కుమార్ 4587, ఏ.ఉమేశ్ 4607, డి.రాకేష్ 4810, జి.వినీత 4898 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీ కృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో రెజోనెన్స్ విజయభేరి



ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నగరంలోని రెజోనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావులు తెలిపారు. వివిధ కేటగిరీలలో కళాశాలకు చెందిన ఐ.కార్తికేయ 57, పి.సాయికిరణ్ 1060, పి.వంషీ 1120, ఎం. కృష్ణ చైతన్య 1381, బి. హర్షవర్ధన్ 1386 , మణికుమార్ 2037, భార్గవ్ రామ్ 3012, జి. దివ్యతేజ 5237, బి. వెంకటకృష్ణప్రసాద్ 7595, అభినాయక్ 8836, కె. ధాన్యదీప్ 9474, డి. అనిల్ 9799, బి. దివ్యశ్రీ 9844, డి విశాల్ 9988, బి. సాయిచైతన్య 12480, పి. తరుణ్ రెడ్డి 13089 వంటి ర్యాంకులు సాదించారని తెలిపారు. 122 మందికి పైగా అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాదించారన్నారు.ఈ సందర్బంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాదించటానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో భోదన అనుభవం కలిగిన మేనేజ్‌మెంటే కారణం అన్నారు. రానున్న జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలల్లో మరెన్నో విజయాలు సాదిస్తామన్నారు అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్‌లో
హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఖానాపురం హవేలి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శనివారం విడుదలైన జేఈఈ మెయిన్ ఫలితాల్లో నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలో అగ్రగామిగా నిలిచారని విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో కేటగిరి ర్యాంక్ 17తో పాటు జిల్లా ప్రథమ, తృతీయ స్థానాలు సాధించారని తెలిపారు. కళాశాలకు చెందిన బి. సాయిచరణ్ జనరల్ (ఈడబ్ల్యూఎస్)లో జాతీయ స్థాయి 17వ ర్యాంక్, బి.సిద్దార్థ్ 297 కేటగిరి ర్యాంక్, ఎస్.రాఘవేంద్ర నవనీత్ 2,704, డి.శ్రీనివాస్ గౌతమ్ రెడ్డి 1046 కేటగిరి ర్యాంక్, నాగ యశ్వంత్ 1458 కేటగిరి ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి మాట్లాడుతూ 40 శాతం విద్యార్థులు అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించటం అభినందనీయమన్నారు. గణితంలో 98.986 పర్సంటైల్, భౌతిక శాస్త్రంలో 100 శాతం పర్సంటైల్, రసాయన శాస్త్రంలో 100 శాతం పర్సంటైల్ సాధించారన్నారు. 28 మందికి 10వేల లోపు ర్యాంకులు రావటం అభినందనీయమన్నారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్



సైంటిస్ట్‌గా స్థిరపడాలని ఉంది : సాయి చరణ్

జేఈఈ మెయిన్ ఫలితాల్లో ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 17వ ర్యాంకు సాధించటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ర్యాంకు రావటానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంది.మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన బ్రహ్మదేవర సాయిచరణ్ పదోతరగతి దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాలలో చదివివాడు. ఇంటర్మీడియట్ ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ జూనియర్ కళాశాలలో చదివాడు. తల్లిదండ్రులు అనిల్‌కుమార్, కల్పన. వారి గ్రామం కుమ్మరికుంట్లలో చిన్న కిరాణా షాపు నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సాయిచరణ్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ప్రణాళికబద్ధంగా సిలబస్ చెప్పి ప్రతి రోజు పరీక్షలు నిర్వహించటం వల్లే నేడు నాకు ఈ ర్యాంకు రావటం జరిగిందన్నాడు. నన్ను ప్రోత్సహించిన కళాశాల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి, అధ్యాపక బృందానికి పేరేపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నా.

పేదలకు ఇక సన్నబియ్యం కొనే బాధలేదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ దేశంలో పేదలకు రేషన్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. గత ప్రభుత్వంలో బియ్యం మాఫియా రేషన్‌బియ్యాన్ని కిలో రూ.10నుంచి రూ.13లకు పేదలనుంచి కొనుగోలు చేసి సొమ్ము చేసుకుందన్నారు. పేదలు కూడా దొడ్డు బియ్యం తినలేక వాటిని అమ్ముకొని తమకష్టంతో సన్నబియ్యం కొనుక్కునేవారన్నారు. గతంలో రైతులు కూడా అధిక దిగుబడుల కోసం దొడ్డు రకం ధాన్యం పండించడంతో అదే బియ్యాన్ని రైతులకు కూడా ఇచ్చే పరిస్థితి ఉండేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంపన్నులు తింటున్న సన్నబియ్యాన్ని పేదలు కూడా తినాలనే ఉద్దేశ్యంతో రైతులకు క్వింటాకు రూ.500బోనస్ ఇచ్చి మరీ సన్నధాన్యం సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గతంలో సన్నరకాల సాగు 20శాతం ఉండగా రైతులకు బోనస్ ఇవ్వడం వల్ల ఇప్పుడు వానాకాలంలో 60శాతం, యాసంగిలో 80శాతం సన్నధాన్యం సాగయ్యిందన్నారు. రాబోయే రోజుల్లో సన్నరకాల సాగు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. సన్న బియ్యం పథకంతో రైతులకు బోనస్‌తో గిట్టుబాటు ధర లభించడంతో పాటు పేదలకు ఆహారభద్రత లభిస్తుందన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలుచేస్తోందన్నారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. పేదలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. భోజన అనంతరం తనకు భోజనం ఏర్పాటు చేసిన రాజారావు దంపతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన వస్త్రాలు అందించారు. అంతకుముందు రఘునాథపాలెం మండలంలో పర్యటించిన మంత్రి పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.

మూడు నెలల్లో రైతు బజార్

రఘునాథపాలెం మండలంలో కూరగాయలు పండించే రైతుల సౌకర్యం కోసం మూడునెలల్లో రైతుబజార్ నిర్మాణం పూర్తిచేసి ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

మంచుకొండలో సింజెంటా బహుళజాతి కంపెనీ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద నిర్మిస్తున్న రైతుబజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు సదుపాయాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సింజెంటా వంటి అంతర్జాతీయ కంపెనీ రైతుల సంక్షేమంకోసం మంచుకొండలో రైతుబజార్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మరికొన్నిచోట్ల కూడా కంపెనీ ద్వారా రైతుబజార్లు ఏర్పాటుకు చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. సింజెంటా కంపెనీ ప్రతినిధి వైద్యనాథం మాట్లాడుతూ తమ కంపెనీ తరుపున దేశంలో 21 రైతుబజార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 23న మంచుకొండ రైతుబజార్‌ను మంత్రి తుమ్మల చేతులమీదుగా ప్రారంభిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జడ్పీసీఈవో దీక్షా రైనా, డీఎంహెచ్‌వో కళావతిభాయి, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ యుగంధర్, జేడీఏ పుల్లయ్య, మార్కెటింగ్ అధికారి అలీమ్, ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు, మాజీఏఎంసీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ బిల్లుల జారీలో
అవకతవకలు

- ఖమ్మం నగరంలో 10 ఆస్పత్రుల మూసివేత
- ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి



ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుంచి నిధులను కాజేసిన వ్యవహారంలో ఖమ్మం నగరంలో 10 ఆసుపత్రులను సీజ్ చేసినట్లు ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిభాయి తెలిపారు. ఈమేరకు శనివారం ఆమె విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. రాష్ట్ర విజిలెన్స్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీల్లో పలు ఆస్పత్రుల్లో సీఎంఆర్‌ఎఫ్ బిల్లుల జారీలో అవకతవకలకు పాల్పడినట్లు తేలిందన్నారు. వారి తనిఖీల ఆధారంగా మొత్తం పది ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ రద్దుచేసి తక్షణమే మూసివేయాలని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. అనుమతులు రద్దయిన ఆస్పత్రుల్లో శ్రీవినాయక ఆస్పత్రి, శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, మేఘశ్రీ హాస్పిటల్, డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్, గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఉన్నట్లు డీఎంహెచ్‌వో తెలిపారు.

కాసుల మత్తులో కక్కుర్తి వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ ఫిర్యాదులు వస్తేగానీ స్పందించలేని స్థితిలో ఉంది. మరోవైపు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోకున్నా వైద్యం చేసినట్లు తప్పుడు బిల్లులు సృష్టించి సీఎంఆర్‌ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) నిధులు కాజేసిన ఆస్పత్రులు వ్యవహారం వెలుగులోకి వచ్చాయి. సీఎంవో కార్యాలయంలో ఆయా ఆస్పత్రుల బిల్లులపై వచ్చిన అనుమానంతో లోతుగా విచారించగా నగరంలోని 10ఆసుపత్రులను వచ్చిన బిల్లులు నకిలీవని తేలిపోయింది. దీంతో ఆయా ఆస్పత్రుల అనుమతులు రద్దు చేయాలని, ఆస్పత్రులను సీజ్ చేయాలంటూ ఏకంగా రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కాసుల కోసం కాని పనులు..

నగరంలోని అనేక ఆస్పత్రులు కాసులకోసం అడ్డగోలు పనులు చేస్తున్నాయి. గతేడాది భ్రూణ హత్యలకు పాల్పడుతూ సుగుణ ఆస్పత్రి వైద్యులు ఏకంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల తనిఖీల్లో దొరికిపోయారు. దీంతో అనుమతులు రద్దు చేసినా అడ్డదారిలో కొత్తపేరుతో మళ్లీ అనుమతులు తెచ్చుకున్నారు. మరో ఘటనలో చిన్నచిన్న స్కానర్లను కొనుగోలు చేసి ఏకంగా ఇళ్ల వద్దకే వెళ్లి స్కానింగ్ చేసి ఆడపిల్లలైతే కడుపులోనే కరగదీస్తున్న దారుణ సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవలే ఓ ఆస్పత్రిలో వైద్యులు మహిళా రోగి పట్ల ఆపరేషన్ థియేటర్‌లో అసభ్యంగా, వెకిలిగా ప్రవర్తించడంతో ఆ మహిళా రోగి భయపడి అప్పటికప్పుడే ఇంటికి వెళ్లిపోయిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రుల్లో లిఫ్టులు, ఇతరత్రా నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇటీవలే ఓ మహిళ లిఫ్ట్ ప్రమాదంలో ప్రాణాన్ని కోల్పోయింది. అంతేకాదు ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆపరేషన్లు వికటించి మరణించే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతూనే ఉన్నాయి. అవసరం ఉన్నా లేకున్నా పరీక్షల పేరుతో భయపెట్టి దండుకోవడం, రోజుల తరబడి ఆస్పత్రుల్లో ఉంచుకుని ఫీజులు వసూలు చేయడం పరిపాటిగా మారింది.

జిల్లా వ్యాప్తంగా 540 వరకు ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో ఖమ్మం నగరంలోనే 260వరకు ఉన్నాయి. వీటిలో కొన్ని ఆస్పత్రులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి ఉంది. చాలా వరకు రెన్యువల్ కావాల్సినవి ఉండగా.. మరి కొన్ని కొత్తవి. వీటిలో అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకున్నా పరిశీలనలో సరైన నిబంధనలు పాటించడంలేదని తెలుస్తోంది. ఆస్పత్రుల్లో వైద్యుల బోర్డులు ఉంటాయి. కానీ వారు అందుబాటులో ఉండరు. ఆపరేషన్ చేయాలంటూ ఒక రోజు ముందుగా సమాచారం ఇస్తే ఆ వైద్యులు ఆ ఆసుపత్రికి వచ్చి ఆపరేషన్ నిర్వహించి తన కమీషన్ తీసుకుని వెళ్తున్నారు. అలాంటి ఆస్పత్రులే నగరంలో ఎక్కువగా ఉన్నాయి.

ఇష్టారాజ్యంగా ఫీజులు

ప్రభుత్వ అనుమతి పొందిన ఆస్పత్రిలో చికిత్సలు అందించే వైద్యుల వివరాలు, ఓపీ సేవలకు, శస్త్రచికిత్సల ఫీజుల వివరాలు బోర్డులు పెట్టాలి. అలాగే ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న ల్యాబుల్లో నిర్వహించే పరీక్షలు, వాటి ఫీజుల వివరాలు పేర్కొనాలి. కొన్ని ఆస్పత్రుల్లో బోర్డుపై ఒక వైద్యుడి పేరుంటే మరొకరు వచ్చి వైద్యం చేస్తారు. ఆపరేషన్ల, చికిత్సల ఫీజుల వివరా లు ఉండవు. నగరంలో వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి, అసవరం లేకపోయినా కొన్ని ఆస్పత్రుల్లో రక్త, మూత్ర పరీక్షలు, స్కానింగ్‌ల పేరిట వేలల్లో బిల్లులు వసూలు చేస్తున్నారు. గతంలో వీటి పై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అం దడంతో తనిఖీలు చేసి, ఒకటిరెండు కేంద్రాలను సీజ్ చేశారు. ఆ తర్వాత మళ్లీ అంతా మామూలే అయ్యింది. ఇలాంటి ప్రైవేటు ఆస్పత్రుల దందాలపై అనేక ఫిర్యాదులు వస్తు న్నా వైద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అనుమతులు లేని ఆస్పత్రులపై దాడులు

డాక్టర్ కళావతిబాయి, జిల్లా వైద్యాధికారి

జిల్లాలో అనుమతులు లేని ఆస్పత్రులపై దాడులు నిర్వహిస్తూనే ఉన్నాం. ఎక్కడైనా ఆస్పత్రుల్లో రోగులు ఇబ్బంది పడితే తమకు సమాచారాన్ని అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ఆస్పత్రులు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. తెలంగాణ అల్లోపతి రిజిస్ట్రేషన్ యాక్టు ప్రకారం ప్రతి ఆస్పత్రి అనుమతులు పొందాల్సి ఉంది.

మైనర్ డ్రైవింగ్.. తల్లిదండ్రులకు జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

చేర్చి కోర్టుకు నివేదించగా ఆయా వాహనాలు నడిపిన తల్లిదండ్రులకు జరిమానా విధిస్తూ ఖమ్మం నాలుగో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు వచ్చింది. వారం రోజుల క్రితం ఖమ్మం నగరంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మొత్తం 15మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిలో ఇప్పటివరకు ఎనిమిదిమంది మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు ఆయా వాహనాలను సీజ్ చేశారు. అనంతరం వారిపై చార్జిషీట్లు దాఖలు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన ఖమ్మం నాలుగో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్(స్పెషల్ మొబైల్) సదరు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ మైనర్లు ఎవరూ వాహనాలు నడపొద్దన్నారు. ఎవరైనా వాహనం నడుపుతూ పట్టుబడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు.



రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: పోటు రంగారావు

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పంటలు దెబ్బతిన్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్రకార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఖమ్మంలో ఆయన శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలని, రైతుల రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, మిర్చి, పొగాకు పంటలకు భారీగా నష్టం జరిగిందన్నారు. అసలే గిట్టుబాటు ధరలు లేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్న రైతులకు అకాల వర్షాలు మరింత కష్టాలు తెచ్చిపెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అర్హత కలిగిన వారికే 'రాజీవ్ యువ వికాసం'

నోడల్ ఆఫీసర్ అహ్మద్ షఫీ ఉల్లా

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి):అర్హత కలిగిన వారికే రాజీవ్ యువవికాసం పథకం అందేలా ఖమ్మం నగరంలో క్షేత్రస్థాయిలో దరఖాస్తులు పరిశీలన చేపట్టాలని నోడల్ ఆఫీసర్, కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా సూచించారు. శనివారం మెప్మా టీఎంసీతో సుజాతారాణితో కలిసి వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లుతో సమావేశం నిర్వహించారు. ప్రతీ దరఖాస్తును క్షుణంగా పరిశీలించాలని, అర్హులను ఎంపిక చేయాలన్నారు. రేషన్‌కార్డులు, ఆదాయ ధ్రువీకరణపత్రం, ఇతర అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని వివరించారు.

రేపు అప్రెంటిషిప్ మేళా

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో టేకులపల్లి ప్రభుత్వ ఐటీఐలో సోమవారం జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్‌కాపి, ఇతర ధ్రువపత్రాలతో రావాలన్నారు.

మహిళా సంఘాల నిర్వహణలో ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండాలి

» జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే చేపట్టి సంఘాలు ఏర్పాటు చేయాలి

» ప్రాజెక్టు డైరెక్టర్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ఖమ్మం మహిళా స్వయం సహాయక సంఘాలు రోల్ మోడల్‌గా నిలవాలని ఖమ్మం మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య సూచించారు. కేఎంసీ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ హోదాలో అభిషేక్ అగస్త్య మెప్మా జిల్లా అధికారులతో తొలిసమావేశం నిర్వహించారు. వినూత్నంగా మహిళా సంఘాలు నిర్వహణపై పలు ఆదేశాలిచ్చారు. ముఖ్యంగా ఎస్‌హెచ్‌జీ సంఘాలు తయారు చేసిన వస్తువులు ఆన్‌లైన్ వ్యాపారం ద్వారా మరింతగా లాభాలు తెచ్చుకోవచ్చని సూచించారు. సంఘాలు ఏర్పాటులో జిల్లా ఆదర్శంగా ఉండాలని, జిల్లాలో ఇంటింటి సర్వే జరిపి అర్హత కలిగిన ప్రతీ మహిళను సభ్యురాలిగా చేర్చుకోవాలన్నారు. కొత్త సంఘాల ఏర్పాటు లక్ష్యానికి మించి చేపట్టాలని ఆదేశించారు. వ్యక్తిగత రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలను డిమాండ్ మేరకు పంపిణీ కార్యచరణ చేయాలన్నారు. ఆహారం, చేతివృత్తులు, మహిళా స్వయంసంఘాలు తయారు చేసిన వస్తువులను ఆన్‌లైన్‌లో అమ్మకాలు జరపాలని తద్వారా ఎక్కువ లాభాలు అందుతాయన్నారు. కూల్‌డ్రింక్స్ స్థానంలో మహిళా సంఘాలు హైప్రోటీన్స్ ద్రావకాలు తయారు చేసి ప్రజలకు రుచి చూపించాలని పీడీ అభిషేక్ అగస్త్య మార్గదర్శకం చేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ల, ఇతర ఆహారపు పదార్థాల అమ్మకాల కేంద్రాల సంఘాలకు ఎప్పటికప్పుడు జిల్లా ఆహారపు నాణ్యతాప్రమాణాల శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. డీఎంసీ సావల సుజాత, ఏడీఎంసీ బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఏవో ముక్తవరపు శ్రీకాంత్, టీఎంసీ గుడిపూడి సుజాతరాణి, సీవోలు గోపోజు ఉపేంద్రమ్మ, సయ్యద్ సల్మా,బొల్లికొండ రోజా,చిలకా ద్రౌపది, కార్యాలయం ఉద్యోగులు మేకల సంధ్యారాణి, రాయల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మెప్మా అధికారులతో సమీక్ష జరుపుతున్న మెప్మా పీడీ, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంసంక్షేమ విభాగం: ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రతీరోజు సాయంత్రం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య సమయం కేటాయించారు.

ప్రతీ సాయంత్రం అందుబాటులో కమిషనర్

సాయంత్రం4.30నుంచి 6గంటల వరకు ప్రజలు కలిసేందుకు అవకాశం కల్పించారు. అలాగే ప్రజలు సమస్యలు తక్షణ పరిష్కారానికి బుడ్డి యాప్‌లో ఫిర్యాదులు చేయాలని సంబంధిత అధికారులు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీజ



తిరుమలాయపాలెం, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి):అపరిష్కృతంగా ఉన్న రైతులు భూసమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని ఇది రైతులకు గొప్పవరమని జిల్లాఇన్‌చార్జి కలెక్టర్ శ్రీజ తెలిపారు. శనివారం తిరుమలాయపాలెంలో ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యల పరిష్కారం ఈచట్టం ద్వారా వీలుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో నరసింహారావు, పాలేరు ప్రత్యేక ఇన్‌చార్జి రవికుమార్, తహసీల్దార్ సుధీర్, జేడీఏ పుల్లయ్య, ఏడీఏ సరిత, ఏవో సీతారాంరెడ్డి, ఎస్‌ఐ జగదీష్, సొసైటీ ఛైర్మన్ చావా వేణు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

ఖమ్మంరూరల్,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటగిరి గ్రామంలో శనివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు పి.సంగయ్య, వైకుంఠం, మల్లికార్జున్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందువులకు రక్షణ కల్పించాలని నిరసన



ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించి, హిందువులకు రక్షణ కల్పించాలని విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. హిందువులపై జరుగుతున్న హింస ఆపాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ, బాలాజీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు గుర్తింపు కార్డు

తిరుమలాయపాలెం, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): భూమి ఉన్న ప్రతీరైతుకు రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకుంటే గుర్తింపు కార్డు అందిస్తామని జేడీఏపుల్లయ్య తెలిపారు. శనివారం తిరుమలాయపాలెం రైతువేదికలో అవగాహన సదస్సులో మాట్లాడారు. గుర్తింపుకార్డు ద్వారా కేంద్రం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న పథకాలకు అనసంధానం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సరిత, విజయచంద్ర, ఏవోసీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ నుంచి రహదారి విస్తరణ

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న జనాభాకు తగిన విధంగా ఖమ్మం నగరంలోని రహదారులను విస్తరణ కార్యక్రమాలు చేస్తున్నామని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. శనివారం ఖమ్మం రైల్వే స్టేషన్ నుంచి పాతమునిసిపల్ కార్యాలయం వరకు ఉన్న రహదారిని కమిషనర్ అభిషేక్ అగస్త్య క్షేత్రస్థాయిలో పట్టణ ప్రణాళిక అధికారి గంధం వసుంధరతో కలిసి పరిశీలించారు. రహదారిని పరిశీలించారు. ఇదే రహదారిలో షాదిఖానా ప్రాంతంలో రహదారి వెడల్పు 52 అడుగులు ఉండగా రైల్వే స్టేషన్‌కు వెళ్లే వరకు అక్రమణలకు గురైంది. రైల్వేస్టేషన్ సర్కిల్ ప్రాంతంలో కేవలం 30అడుగులు లోపుగా నమోదైంది. దీంతో పూర్వ రికార్డుల మేరకు రహదారి విస్తరణ పనులు చేపడ్తామని కమిషనర్ ప్రకటించారు. 45మునిసిపల్ దుకాణాలు, 35ప్రైవేట్ భవనాలు, 3ప్రభుత్వ కార్యాలయాలు రహదారి వెడల్పులో కొంతస్థలం కోల్పోనున్నాయి. స్థానిక వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు కమిషనర్ అభిషేక్ అగస్త్యను కలిసి పలు సూచనలు చేశారు. పనులకు సహకరించాలని చెప్పారు.

జేఈఈ ఫలితాల్లో ఎస్‌ఆర్ కళాశాల విజయభేరి



ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల ఛైర్మన్ వరదరెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన వినోద్ 246, వెంకట్ చరణ్ 1047, ఆకాష్ 1813, పవన్‌కుమార్ 1185, సాయిపవన్ 3248, అఖిల 3828, శివసాయి 4721, సాయిచరణ్ 6200, భరత్ 6839, వాసు 6876, శ్రీలేఖ 7505, శశాంక్ 8151, రవితేజ 8387, తీర్థన 9434, నవీన్‌కుమార్ 9698, మోహిత్ 9810, సంతోష్ 9972 ర్యాంకులు సాధించారని తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్స్ మధుకర్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి, డీజీఎం గోవర్థన్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి విజయ భాస్కర్ రెడ్డి, డీన్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

భూ భారతి సదస్సును విజయవంతం చేయండి

ఖమ్మంరూరల్,ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21న ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలోని అమ్మా ఫంక్షన్ హాల్లో నిర్వహించబోయే భూ భారతి అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

'భూ భారతి'తో రెవెన్యూ వ్యవస్థకు జీవం

» వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపేంద్రరావు

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ వ్యవస్థ చరిత్రలో భూ భారతి చట్టం ఒక నూతన అధ్యాయమని పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం జీపీవోల విధులు- బాధ్యతలు, అవగాహన సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఖమ్మం, భద్రాది జిల్లాతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఈసందర్భంగాటీజీటీఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, రెవెన్యూ చట్టంపై అనుభవం ఉన్న ప్రముఖులు వెంకటేశ్వరరావు, ఆదిరాజు సీతారామరాజు, గ్రామరెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలన్నారు. విధులను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలిని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మాజీ విశ్రాంత ఎంపీడీఓ ఎండీ నవాబ్‌పాషా అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని పూర్వ విఆర్వోలు బాధ్యతగా పనిచేయాలన్నారు. అవినీతి మరకలు అంటకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గం నిర్దేశాలను పాటించి ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందాలని వనం నాగయ్య సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అసోసియేట్ అధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్, మహిళా అధ్యక్షురాలు తాటి ఇందిరమ్మ, కొమరం కృష్ణవేణి, వసంత భాయి, శ్రీవాణి, పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కాక శ్రీను, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ కే జానిమియా, ధరావత్ భాస్కర్, రాష్ట్ర నాయకులు వజ్జా రామారావు, కిషోర్, బంక కృష్ణయ్య, వాంకుడోత్ వెంకన్న, మక్కాల శ్రీనివాస్, వివిధ ప్రాంతాలకు చెందిన వీఆర్వోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపేంద్రరావు

నేడు, రేపు ఎమ్మెల్సీ కవిత పర్యటన

ఖమ్మం,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతిప్రతినిధి): బీఆర్ఎస్ మహిళనేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదిసోమవారాల్లో ఉమ్మడి జిల్లాలో పర్యటన సాగించనున్నారు. ఆదివారం సాయంత్రం ఖమ్మంలో గుండాల కృష్ణ పరామర్శతో పాటు ఖమ్మంలో రిసెప్షన్‌కు హాజరవుతారు. కల్లూరు మండలం లింగాలలో గృహప్రవేశంలో పాల్గొటాంరు. భద్రాచలం సోమవారం ఉదయం భద్రాచలం సీతారామచంద్ర స్వామిఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 9గంటలు తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో సమావేశం అవుతారు. 10గంటలకు పర్ణశాల వెళ్లి అక్కడ స్వామివారిని దర్శించి పూజలు నిర్వహిస్తారు.

తూకం వేసి బియ్యం అందించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): సన్నబియ్యంపై ప్రజలకు ఎంతో నమ్మకం కలిగిందని వీటిసరఫరాలో ఏలాంటి అవకతవకలు, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన చాంబర్‌లో రేషన్‌డీలర్లు, బియ్యం రవాణా వాహనాల కాంట్రాక్టర్లు, ఎంఎల్‌ఎస్ పాయింట్ల అధికారులతో ఆయన సమీక్షించారు. రేషన్ డీలర్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఖచ్చితగా బస్తా తూకం వేసి ఇవ్వాలని సూచించారు. డీలర్లు కూడా లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. అనంతరం జిల్లాలో సన్నబియ్యం పంపిణీపై మంచి ఆదరణ ఉందన్నారు. ప్రతీ నెలా ఏలాంటి ఇబ్బందులు కలగకుండా బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్వో చందన్‌కుమార్, జీఎం గంటా శ్రీలత, రేషన్ డీలర్ల సంఘం నాయకులు బానోతు వెంకన్న, జానిమియా, దొండ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న యుగంధర్

ఖమ్మంఖానాపురంహవేలి,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగ సందర్భంగా శనివారం రన్‌ఫర్ జీసస్ ర్యాలీని కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఏసుక్రీస్తు ఆశీర్వాదాలు అందరికి ఉండాలని ఆకాంక్షించారు. ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ట్యాంక్ బండ్ వరకు నిర్వహించారు.

సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక మార్పు

ఖమ్మం సంక్షేమ విభాగం: సన్నబియ్యం పంపిణీ దేశంలోనే విప్లవాత్మక మార్పువంటిదని కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగందర్ పేర్కొన్నారు. శనివారం 42వ డివిజన్‌లో సన్నబియ్యం లబ్ధిదారురాలు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుమ్మల యుగందర్ పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల, కాంగ్రెస్ నాయకులు పాకాలపాటి శేషగిరిరావు పాల్గొన్నారు.

వరల్డ్ లివర్ డే అవేర్ నెస్ ర్యాలీ

ఖమ్మంకలెక్టరేట్:లివర్(కాలేయం) ప్రాముఖ్యత, అది పనిచేసే తీరును ప్రతీ వ్యక్తి గుర్తించుకోవాలని మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ యుగంధర్ అన్నారు. శనివారం వరల్డ్ లివర్‌డే సందర్భంగా సాయిరామ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎస్పీ స్టేడియం నుంచి లకారం ట్యాంక్‌బండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. లకారం ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్‌పార్క్‌లో యుగంధర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కౌన్సిల్ సభ్యులు సునీల్‌కుమార్ జంగాల, స్వాతి జంగాల, శ్రీధర్ జంగాల, వెంకటేష్,ఐఎంఏ అధ్యక్షుడు కంభంపాటి నారాయణ,ఎల్. కిరణ్ కుమార్, బి.శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు బీజీ క్లైమెంట్, బుర్రి వెంకట్ కుమార్ పాల్గొన్నారు.

దయాకర్, అంజన్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

ఖమ్మంబైపాస్‌రోడ్, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులపై కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్, అంజన్‌కుమార్‌యదవ్ అసభ్యపదజాలంతో మాట్లాడారని, వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని నగరంలోని ఖానాపురంహవేలి పోలీసుస్టేషన్ సీఐ భానుప్రకాష్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. మోదీ, అమిత్‌షాలను దొంగలు, కేడీలు అనడం ప్రధాని పరువును దెబ్బతీసేలా ఉన్నాయని, అదేవిధంగా ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నట్లు నెల్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, శ్యాంరాథోడ్, బీజేపీ ఖమ్మం అసెబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, జ్వాలాగౌడ్, నాగేశ్వరరావు, రుద్రగాని మాధవ్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదినోత్సవం







అజయ్‌కు కేక్ తినిపిస్తున్న తండ్రి నాగేశ్వరరావు, శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, నాగండ్ల, బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): సీనియర్లును కూడా కలుపుకుపోతానని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని పువ్వాడ అజయ్‌కుమార్‌నివాసంలో కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, కార్యకర్తల నడుమ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ముందుకు కేక్ కట్ చేసిన పువ్వాడ అజయ్‌కు తండ్రి నాగేశ్వరరావు కేక్ తినిపించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు(కొటి), దండా జ్యోతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి ఆధ్వర్యంలో "పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. మాజీ మంత్రి పువ్వాడకు కేక్ తినిపించి జ్ఞాపికలను అందించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, కొలేటి రాధాకృష్ణ, మల్లేంపాటి శ్రీను, గుజ్జర్లపుడి అప్పారావు, వెంపటి శ్రీను, తాతా రవి, ఏపూరి ప్రేమ్‌కుమార్, దరిపల్లి సాంబయ్య, నామా వెంకన్న, శ్రీరంగం సతీష్, మువ్వా శేఖర్, యడేల్లి బిక్షం, తంగిళ్లపల్లి శ్రీనివాస్, మిరియాల రమేశ్, చింతల రవి, షేక్ ఉస్సెన్‌సాబ్, చల్లా శ్రీను, పల్లపు నాగరాజు, ఖమ్మం 20వ డివిజన్ అధ్యక్షులు ఎలుక శ్రీను, పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ

ఖమ్మంకలెక్టరేట్,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి):లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ సమగ్రంగా నిర్వహించాలని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖల మంత్రి ఎం.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)అన్నారు. శనివారం మంత్రులు, యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్. చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, డీఎస్వో చందన్‌కుమార్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. మేనెల చివరి వారం నాటికి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

'మోడల్ స్కూల్' హాల్ టికెట్లు తీసుకోవాలి

ఖమ్మంఖానాపురంహవేలి,ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మోడల్ స్కూల్ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జరిగే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు ఈనెల21నుంచి ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ తెలిపారు.ఈ నెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌కు అధ్యక్షులే పెద్ద మైనస్: కాంగ్రెస్

ఖమ్మంరూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మండల అధ్యక్షులే పెద్ద మైనస్‌అని, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ వారేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీఛైర్మన్ మద్ది మల్లారెడ్డి విమర్శించారు. రెడ్డిపల్లిలోని ఓఫంక్షన్‌హాల్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో తుమ్మల నాగేశ్వరరావు, తాజాగా కందాళ ఉపేందర్‌రెడ్డి ఓటమికి ఆ నలుగురే కారణమని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని, దయాకర్‌రెడ్డిను విమర్శించే స్థాయి మీది కాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్యను హెచ్చరించారు.ఈ సమావేశంలో మారెమ్మగుడి ఛైర్మన్‌తిప్పిరెడ్డి వీరారెడ్డి, రాంమూర్తినాయక్, పంతులు నాయక్, బాబు, హరినాయక్, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.



ముత్యాల కవచాలంకారంలో జమలాపురం శ్రీవారు

ఎర్రుపాలెం, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారికి శనివారం సర్వాంగాభిషేకం నిర్వహించి ముత్యాల అలంకారంలో భక్తులకు దర్శనం కలిపించారు. ఆలయ అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పంచామృతాలు, సుగంధద్రవ్యాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారి ఉత్సవాలను పల్లకిలో ఊరేగించి కళ్యాణ వేదిక వద్దకు చేర్చి నిత్యకళ్యాణం నిర్వహించారు. భక్తులు పాలు, పొంగళ్లను శ్రీవారికి నివేదించారు. భక్తులు నూతన వాహనాలకు పూజాది కార్యక్రమాలు నిర్వహించుకుని తమ నూతన వాహనాలతో గిరి ప్రదక్షిణలు చేశారు.

పల్లిపాడు ఉన్నత పాఠశాలలో చోరీ

కొణిజర్ల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): కొణిజర్ల మండలం వైరా మునిసిపాలిటీ పరిధిలోని పల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగుచూసింది. ఎస్ఐ సూరజ్ తెలిపిన వివరాలు ప్రకారం... పల్లిపాడు ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఉదయం పూట పాఠశాల సిబ్బంది వెళ్లిచూడగా కంప్యూటర్‌రూమ్ పగలుగొట్టి ఉంది. గదిలోని కంపూటర్, ఆరు బ్యాటరీలు, ప్రింటర్, మైక్‌సెట్ తదితర సామగ్రి అపహరణకు గురైనట్లు పాఠశాల హెచ్ఎం సుజాత ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వాటి విలువ రూ.1,83,000 ఉంటుందని హెచ్ఎం ఫిర్యాదులో పేర్కొన్నారు. హెచ్ఎం ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి పట్టణంలోని 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని సత్తుపల్లి టౌన్-1 ఫీడర్‌లో ట్రీకటింగ్, ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ట్రాన్స్‌కో ఏఈ యూ.శరత్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని విద్యానగర్ రోడ్, వాణీ విద్యాలయం రోడ్, ఎస్‌వీఆర్ కాంప్లెక్స్ రోడ్, ఎండీ ఆసుపత్రి రోడ్లలో అంతరాయం ఏర్పడనుందని, ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు లింగాలకు ఎమ్మెల్సీ కవిత రాక

కల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలంలోని లింగాల గ్రామంలో ఆదివారం డీఎస్‌పీ ఫంక్షన్ హాల్ యజమానులు దేవరపల్లి నాగప్రసాద్, పట్టాభి నివాస గృహంలో జరిగే శుభ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రానున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పాలెపు రామారావు తెలిపారు. లింగాల గ్రామంలో సాయంత్రం జరుగనున్న నూతన గృహప్రవేశ వేడుకలకు కవితతోపాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య రానున్నారని తెలిపారు.

రేపు రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా

వైరా, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలపై 21న వైరా తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో సమస్యలపై శనివారం సీపీఎం ఆధ్వర్యంలో సర్వే చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి, మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్.జాన్‌మియా, నాయకులు చెంగల తిరుపతమ్మ, గరిడేపల్లి వెంకన్న, తోటకూర కృష్ణయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.



ఇల్లు లేక పూరిగుడిసెలో నివాసముంటున్న త్రికవిత



పునాదులకే పరిమితమైన గృహలక్ష్మి పథకం ఇల్లు

అర్హుల ఎంపికపై అనుమానాలు?

- ఇందిరమ్మ కమిటీలతో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేనా..
- ఇళ్ల మంజూరులో అధికారుల బాధ్యత కూడా అవసరం..

వేంసూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా వేంసూరు మండలంలో 3,362మందిని అర్హులుగా గుర్తించారు. మొదటి విడతగా 5,77మందిని ఎంపిక చేయటానికి ఇందిరమ్మ కమిటీలు సిద్ధమయ్యాయి. ఇళ్లు లేని పేదలందరూ ప్రజాపాలనలో తమకు ఇళ్లు కావాలని దరఖాస్తులు సమర్పించారు. దాని ఆధారంగానే వేంసూరు మండలంలో అర్హులను గుర్తించారు. ఇదిలా ఉంటే అర్హులైన పేదలను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేశారు. ఈ కమిటీలు ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు జాబితాలను తయారుచేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇందిరమ్మ కమిటీలో అధికార పార్టీకి చెందిన నాయకులే ఉండటంతో అర్హులకు ఇస్తారా...? లేక అధికార పార్టీకి చెందిన అనుచరులకు ఇస్తారోనని అర్హులైన పేదలు ఆందోళన చెందుతున్నారు. గ్రామసభల ద్వారా ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని పేదలు, బీజేపీ నాయకులు కోరుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేంసూరు మండలానికి గృహలక్ష్మి పథకం కింద 453 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 130మంది లబ్ధిదారులు తమ కున్న పూరిగుడిసెలు, రేకులషెడ్లను తొలగించుకొని ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. ఈ సమయంలో శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కోడ్ కారణంగా బిల్లులు రాక ఇళ్ల పునాదులకే పరిమితమయ్యాయి. అప్పటి లబ్ధిదారులు కూడా ప్రజాపాలనలో తమకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని దరఖాస్తులు చేసుకున్నారు. ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా ఇండ్లు కేటాయించాలని అర్హులైన పేదలు కోరుతున్నారు.

అర్హులందరికి న్యాయం చేయాలి



పిల్లి భాస్కర్, సీపీఐ నాయకుడు

ఇళ్ల మంజూరులో ఇందిరమ్మ కమిటీతోపాటు అధికారుల పాత్ర కూడా ఉండాలి. పాదర్శకంగా మంజూరు చేయాలి. వేంసూరు మండలంలో గతంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల నిర్మాణం చేపట్టిన పేదలకు కూడా ఇందిరమ్మ పథకంలో ఇళ్లు మంజూరు చేయాలి.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



టిప్పిశెట్టి త్రికవిత, గృహిణి

మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. ప్రజాపాలనలో దరఖాస్తు చేశాం. మాకు సెంటు వ్యవసాయ భూమి కూడా లేదు. కూలీపనులకు వెళ్తూ జీవిస్తున్నాం. పూరిగుడిసెలోనే నివాసముంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వమైనా మాకు ఇల్లు మంజూరు చేయాలి.

గ్రామసభల్లో లబ్దిదారులను ఎంపిక చేయాలి



పర్సా రాంబాబు, బీజేపీ నాయకుడు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి. అప్పుడే అర్హులైన పేదలకు ఇండ్లు అందుతాయి. ఇందిరమ్మ కమిటీలతోపాటు అధికారులు కూడా పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన పేదలను ఎంపిక చేయాలి.

'మైక్రో ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలి'



మాట్లాడుతున్న నరేష్

బోనకల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలని కేవీపీఎస్ జిల్లా నాయకుడు కర్లకుంట నరేష్, మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు. బోనకల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు నోముల పుల్లయ్య, ఏసుపోగు బాబు, మందా సత్యానందం, బంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీగీతా మందిరంలో తదియారాధన



ఆహారపొట్లాలు ఇస్తున్న నిర్వాహకులు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి):పట్టణ శివారులోని గీతాజ్ఞాన మందిరంలోని పార్ధసారథి స్వామివారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పాటు అభిషేకాలు పూజలు నిర్వహించారు. పట్టణంలోని నిరుపేదలతో పాటు ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో యాచకులకు తదియారాధనలో భాగంగా ఆహారపొట్లాలను పంపిణీ చేశారు.

బీజేపీని తరిమికొట్టాలి: ఎమ్మెల్యే రాగమయి



తల్లాడలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): దేశంలో మత విద్వేష బీజేపీని తరిమికొట్టాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. శనివారం తల్లాడలో జైబాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి నిర్వహించారు. ఆర్‌బీ గార్డెన్‌లో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ రథసారధి గాంధీజీ త్యాగాలను అవమానపరుస్తూ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఈతరుణంలో జాతీయ సమైక్యత సమగ్రతలను మనందరం కలిసికట్టుగా ఏకమై కాపాడుకోవాలన్నారు. సభలో డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం అమలుచేస్తున్న అబివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిల సహకారంతో ఎమ్మెల్యే రాగమయి సత్తుపల్లి నియోజకవర్గంలో 15 నెలల్లో రూ.800 కోట్లతో అబివృద్ధికార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షుచిజీ బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, సొసైటీ చైర్మన్ తూము వీరభద్ర రావు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్,నాయకులు జక్కంపుడి కిషోర్, దివ్వెల కృష్ణయ్య, రవి, గుర్రం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



లీకవుతున్న నీరు

పగిలిన పైపులైన్

వైరా, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): స్టేజీ పినపాక వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగిలి తాగునీరు వృథాగా పోతోంది. నీరు పొలాల్లో ప్రవహిస్తోంది. స్టేజీ పినపాకలో ఇదే ప్రాంతంలో పగిలిన పైపులైన్‌కు మూడురోజుల కిందట మరమ్మతులు చేశారు. పునరుద్ధరించిన మూడురోజులకే పగిలిపోయింది. పగిలిన పైపులైన్ నుంచి నీరు ఒక్కసారిగా బయటకు రావడంతో కాల్వ మాదిరిగా ప్రవహించి పక్కనే ఉన్న భూముల్లోకి చేరాయి. సాగునీరు మాదిరిగా మంచినీరు పొలాల్లో ప్రవహిస్తోంది. శనివారం సాయంత్రం మిషన్ భగీరథ సిబ్బంది చేరుకొని స్టేజీ పినపాకలోని వాటర్‌ట్యాంకుకు వెళ్లే హెయిర్‌వాల్‌ను బంద్ చేసి నీటి వృథాను అరికట్టారు.

యథాస్థానంలోకి వైరా కూరగాయల మార్కెట్

వైరా, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వైరాలో కూరగాయల మార్కెట్‌ను తిరిగి మళ్లీ యథాస్థానానికి తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా మధిర-జగ్గయ్యపేట రోడ్డులో ఇంతకముందు కూరగాయల మార్కెట్ ఉంది. గత బీఆర్ఎస్ హయాంలో రూ.నాలుగున్నర కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం కూరగాయల మార్కెట్‌ను తాత్కాలికంగా మునిసిపల్ కార్యాలయం పక్కనే ఉన్న ఖమ్మం రోడ్డులోని హరిత రెస్టారెంట్ ఆవరణలోకి తరలించారు. దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి అసౌకర్యాల మధ్య అరకొర వసతులతో కూరగాయల మార్కెట్‌ను నిర్వహిస్తున్నారు. స్థలం ఇరుకుగా ఉండటంతో స్థానికులు కూరగాయల కొనుగోళ్లకు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నారు. గతంలో కూరగాయల మార్కెట్ ప్రాంతంలో పిల్లర్లు కొంతమేర గోడలు నిర్మించారు. ఇప్పుడు అక్కడ భూమిపైన ఫ్లోరింగ్ వేసి గోడలు, పిల్లర్లపైన రేకులు వేసి గతంలో మాదిరిగానే వ్యాపారులకు దుకాణాలు కేటాయించి ఇక్కడే కూరగాయల మార్కెట్‌ను నిర్వహించాలని ఆవ్యాపారులు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ శుక్రవారం సాయంత్రం మొండిగోడలతో ఉన్న పూర్వపు కూరగాయల మార్కెట్ స్థలాన్ని పరిశీలించారు. తాత్కాలికంగా నడుస్తున్న కూరగాయల మార్కెట్‌ను తిరిగి యథాస్థానంలోకి తరలించేవిధంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కొద్దిరోజుల్లో కూరగాయల మార్కెట్‌ను యథాస్థానంలోకి తరలించటానికి వ్యాపారులు ఏర్పాట్లు చేపట్టారు.



పాత మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎన్నికల హామీల అమలుకు కృషి

- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

తల్లాడ,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా అదనంగా మరిన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. శనివారం బీఆర్ గార్డెన్‌లో 70మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీవో సురేష్‌బాబు పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ సీఎం పర్యటన



మధిరటౌన్, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మధిర మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా సిరిపురం గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి కార్యక్రమాలకు బయలుదేరనున్నారు. ఒకే రోజు 72 కోట్లతో చేపట్టనున్న అబివృద్ధి పనుల శంకుస్థాపన విచ్చేస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కోరారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మల్లు నందిని

మధిరటౌన్,ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ ఎప్పటికి అప్పుడు వైద్య పరీక్షలు చేయించు కోవాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. శనివారం మధిరలోని టీవీఎం పాఠశాలలో గ్రేస్ హాస్పిటల్, అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఆసుపత్రి వైద్యులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చుక్కల దుప్పిని గాయపరిచిన వీధికుక్కలు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): ఓ చుక్కల దుప్పిని వీధి కుక్కలు వెంటాడి గాయపరిచిన సంఘటన శనివారం సాయంత్రం గౌరిగూడెంలో చోటుచేసుకుంది. సత్తుపల్లి వైపు నుంచి తమ జనావాసాల్లోకి వచ్చిన ఓ చుక్కల దుప్పి వచ్చింది. దుప్పిని వీధికుక్కలు వెంటాడి గాయపరచడంతో గమనించిన స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు ప్రథమ చికిత్స అనంతరం నీలాద్రి అర్బన్ పార్క్‌లోకి చేర్చారు.



సత్తుపల్లి పట్టణంలో క్రైస్తవుల ర్యాలీ



కల్లూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎనోష్‌కుమార్

'మానవాళి రక్షణ కోసమే ఏసు జననం'

సత్తుపల్లిరూరల్/ కల్లూరు, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో ఏసు జన్మించాడని, అందరినీ సమానంగా చూడాలని, ప్రేమ, కరుణభావాలతో మెలగాలని నేషనల్ క్రిష్టియన్ కౌన్సిలర్ (ఎన్‌సీసీ) జాతీయ నాయకుడు అలవాల కరుణాకర్ అన్నారు. శనివారం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి క్రైస్తవులంతా కలిసి పట్టణంలోని జాతీయ రహదారి వెంట పరుగులు తీసి రింగ్ సెంటర్‌కు చేరుకుని ప్రసంగించారు. ఏసు పుట్టుక, మరణం, 3వ రోజున మృత్యుంజయుడై తిరిగి లేచిన సందర్భంగా ఈ కార్యక్రమం ప్రతిఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఏసు ప్రభువు ప్రేమ, కరుణ, త్యాగం గురించి పురవీధులలో వివరిస్తూ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో అన్ని చర్చిల క్రైస్తవులు పాల్గొన్నారు.

క్రీస్తు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎనోష్‌కుమార్ హితవు చెప్పారు. కల్లూరులో శనివారం అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశపౌరులపై ఉందన్నారు. ఎన్నెస్పీ క్రాస్ రోడ్డు నుంచి రన్ ఫర్ జీసెస్ ర్యాలీ ప్రారంభమై స్థానికంగా మెయిన్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంది. కార్యక్రమంలో ఏఐసీసీ మండల అధ్యక్షుడు తేళ్ల ఎబినేజర్, ప్రెయిర్ సెల్ జిల్లా అధ్యక్షుడు టి.నిర్మలకుమార్, ఏఐసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.బాలరాజు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణలు రద్దు చేయాలి: ముస్లిం ఐక్య సంఘం



ప్రదర్శన నిర్వహిస్తున్న ముస్లింలు

మధిరరూరల్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టం 2025 ను రద్దు చేయాలని శనివారం మధిరలో ముస్లిం ఐక్యసంఘం మధిర కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. మధిర పట్టణంలో వైరారోడ్డులో ప్రారంభమైన ఈపందర్శన పురవీధుల్లో సాగింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాదలని, మతతత్వం నశించాలని, వక్ఫ్ ఆస్తులకు రక్షించాలని నినాదాలు చేస్తూప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్

తల్లాడ, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): పాల ఉత్పత్తిదారులకు రూ.1.50లక్షల బోనస్‌గా పంపిణీచేస్తున్నట్లు కృష్ణా ట్రస్టు మిల్క్ యూనియన్ ట్రస్టు బోర్డు సభ్యుడు పల్నాటి సత్యం తెలిపారు. మండలంలోని కుర్నవల్లి గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో బోనస్ పంపిణీ సూపర్‌వైజర్ ప్రభాకర్ అధ్యక్షతన శనివారం జరిగింది ఈసదర్భంగా సత్యం మాట్లాడుతూ 2024-25 కుగాను మొదటి విడత ఫిబ్రవరి నుంచి మార్చివరకు రెండునెలలకు 10వాతం బోనస్‌గా కుర్నవల్లిలోని మూడు పాల శీతలీకరణ సంఘాల పరిధిలో రూ.1.50లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఎదిగినా ఒదిగి ఉండాలి: ఎంఈవో



వాటర్ క్యాన్‌ను బహూకరిస్తున్న విద్యార్థులు

సత్తుపల్లి, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, పరీక్షా ఫలితాలలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సత్తుపల్లి ఎంఈవో నక్కా రాజేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు వాటర్ క్యాన్‌ను 5వ తరగతి విద్యార్థులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు లాల్‌అహ్మద్, నరసింహా, కంభంపాటి వెంకటేష్, శేషుకుమార్, విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

'పాడి పరిశ్రమతో అభివృద్ధి చెందాలి'

మధిరరూరల్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): స్వయం సంఘాల మహిళలు పాడి పరిశ్రమతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ సన్యాసయ్య అన్నారు. శనివారం మండలంలోని వంగవీడులో స్వయం సంఘాల మహిళ సభ్యులకు ఇందిరా డెయిరీ నిర్వహించిన అవగాహన సదస్సులో పీడీ మాట్లాడారు. స్వయం సంఘాల మహిళలు బాగా ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ఇందిరా మహిళ డెయిరీని ని డిప్యుటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చారన్నారు. ఈకార్యక్రమంలో డీపీఎం శ్రీనివాస్, డైరీ ఏపీఎం లక్ష్మణరావు, మధిర ఏపీఎం శ్రీనివాసరావు, సీసీ కోటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణం

కల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కల్లూరులోని కప్పలబంధం రహదారి వైపున దాసుల సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలు ముగిసి 16రోజుల పండుగ సందర్భంగా దాసుల సంఘం ఆధ్వర్యంలో ఈ కల్యాణ క్రతువును నిర్వహించారు. కార్యక్రమంలో కల్లూరు పట్టణ దాసుల సంఘం గౌరవాధ్యక్షుడు పల్లం రాందాసు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసదాసు, మండల అధ్యక్షుడు గుంటక మోహన్‌దాసు పాల్గొన్నారు.